neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 20 సోమవారం, ఏప్రిల్ 2026

# చెన్నై సూపర్ 6...

## 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు. పట్టణ రవాణా వ్యవస్థను మెరుగు పరచడంలో భాగంగా, చివరి ్చంది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

# తెలంగాణ సత్తెమ్మకు కేటీఆర్ ఘన నివాళి






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల కేటీఆర్ తీవ్ర సంతాపం..**

సత్తెమ్మ పాడె మోసి అంతిమ యాత్రలో పాల్గొన్న కేటీఆర్ సత్తెమ్మ పార్థివ దేహంపై బిఆర్ఎస్ పార్టీ జెండా కప్పి నివాళు లర్పించిన కేటీఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తెమ్మ పాడె మోసి అంతిమ యాత్రలో పాల్గొన్న కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో సత్తెమ్మ చేసిన సేవలు చిరస్మరణీయం నిఖార్సైన ఉద్యమకారిణిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని తెలిపారు ఇందులో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య వేములవాడ బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జీ చల్మడ లక్ష్మీ నరసింహారావు జిల్లా ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షం

## వడగళ్ల వాన తో ఆందోళనలో రైతన్న

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పట్టణంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం 3:30 గంటల నుంచి సుమారు గంటపాటు భారీగా వడగండ్లు కురిశాయి. దాంతో పట్టణంలో జనజీవనం స్తంభించింది.వడగండ్ల ధాటికి ప్రజలు బయటకు వెళ్లలేకపోయారు. రోడ్లపై ఉన్న వాహనదారులు వడగండ్ల వానతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు గత వారం రోజులుగా కామారెడ్డిలో సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాంతో ఎండ వేడిమికి తట్టుకోలేక ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారం రోజులుగా అధిక ఉష్ణోగ్రతతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు కామారెడ్డి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. గ్రామాల్లో చేతికి వచ్చిన వరిపంట వడగండ్ల వర్షానికి నెలకొరుగుతుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కొనుగోళ్లు మొదలు కావడంతో రైతులు భయపడుతున్నారు.




# తమిళనాడులో చంద్రబాబు ప్రచారం...

## ఎన్డీయే కోసం రంగంలోకి టీడీపీ అధినేత

- తమిళనాడులో ఎన్డీయే తరపున ప్రచారానికి చంద్రబాబు
- రేపటి నుంచి రెండు రోజుల పాటు పర్యటన
- కోయంబత్తూరు, చెన్నై, మధురైలలో సభలు, రోడ్‌షోలు
- ఎన్డీయే అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహం
- ఈ నెల 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల తరపున అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనే ందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తమిళనాడు వెళ్లనున్నారు. తమిళనాడులో ఈ నెల 23న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, సీఎం చంద్ర బాబు ఈ నెల 20, 21 తేదీల్లో తమిళ నాడులోని కోయంబత్తూరు, హోసూరు, తళ్లి, ఆవడి, మధురైలలో ఎన్డీఏ పక్షాల అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిం చనున్నారు.




## హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'.. దేశవ్యాప్తంగా 52 మంది అరెస్ట్

- అరెస్టయిన వారిలో 32 మంది బ్యాంకు అధికారులు
- 9 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన 16 ప్రత్యేక బృందాలు
- మ్యూల్ ఖాతాలు తెరవడంలో అధికారుల పాత్ర ఉన్నట్లు నిర్ధారణ

దేశవ్యాప్తంగా విస్తరించిన భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నగర పోలీసులు ఛేదించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0' ధీకారులతో సహా మొత్తం 52 మందిని అరెస్టు చేశారు. ఈ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.

# కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి బదిలీ

## సంగారెడ్డిలో పోస్టింగ్?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి బదిలీ అయ్యారు. సంగారెడ్డి అడిషనల్ ఎస్పీగా ఆమెను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో కామారెడ్డి డీఎస్పీలుగా మాత్రమే ఇక్కడ పని చేసేవారు.15 నెలల పాటుమొట్టమొదటిసారిగా సబ్ డివిజన్ ఏఎస్పీ స్థాయి అధికారిణిగా చైతన్య రెడ్డి 2025 జనవరి 1 న బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో దాదాపు 15 నెలల పాటు పనిచేశారు. ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విధుల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.కేసుల విచారణలో పారదర్శకత పెంచేలా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ముఖ్యంగా షీ టీం బలోపేతం కోసం కృషి చేశారు. గ్రామాల్లో షీ టీంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోక్సో కేసుల విచారణతో నిక్కచ్చిగా వ్యవహరించారు.తప్పు చేసిన వ్యక్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నారు. దాంతో కేసుల విషయంలో ఏఎస్పీ వద్దకు వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించారు. మహిళా సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టారు.పోక్సో కేసు బాధితులతో ప్రత్యేకంగా మాట్లాడి వారిలో భరోసా నింపే ప్రయత్నం చేయగా ఇటీవల అనేక కేసులు నమోదయ్యాయి. వాటిలో చాలా మందికి శిక్షలు కూడా పడ్డాయి. ఏఎస్పీ బదిలీ తర్వాత కొత్తగా ఎవరు రానున్నారనేది ఇప్పటివరకు తెలియరాలేదు. అయితే గతంలో మాదిరిగా డీఎస్పీ క్యాడర్ అధికారి వస్తారా..? లేక సబ్ డివిజన్ ఏఎస్పీ హోదాలో నియమిస్తారా.. అనేది తెలియాల్సి ఉంది.

# వేములవాడ పట్టణంలో ఘనంగా జరిగిన హిందూ మహాసమ్మేళనం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## వేలాదిమంది హిందూ బంధువుల జయ జయ ద్వానాల మద్య వైభవంగా జరిగిన హిందూ మహాసమ్మేళనం




రాష్ట్రీయ స్వయంసేవ సంఘం వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శతాబ్ది వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా వేములవాడ పట్టణంలో హిందూ మహాసమ్మేళనం ఘనంగా జరిగింది ఈ హిందూ మహాసమ్మేళనానికి ముఖ్య అతిథిగా కొత్తకోట శివానంద స్వామీజీ విచ్చేశారు ప్రధాన వక్తగా శ్రీ కాచం రమేష్ జీ ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్య కార్యవాహ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంఘటనలో శక్తి దాగి ఉందని ,హిందూ బంధువులందరూ ఎంత ఐక్యతతో ఉంటే అంత శక్తి జాగరుకతం అవుతుందని తెలుపుతూ ఈరోజు హిందూ సమాజం లో వచ్చిన చైతన్యానికి, సాధిస్తున్న విజయాలకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు గా నిశబ్దంగా చేసిన కృషి తపస్సు కారణమని తెలుపుతూ ఈ దే నమస్కారం ఈ దేశమంటే మట్టి ముద్ద కాదు ఈ దేశమంటే మహిమాన్వితమైన దేవతలు నడయాడిన పవిత్రమైన భూమి,, ఎంతోమంది దేశభక్తులకు మహాపురుషులకు జన్మనిచ్చిన పవిత్ర భూమి అని తెలుపుతూ హిందూ సమాజం ఎప్పటికీ ఎందుకంటే సంఘటితంగా ఉండాలని మన పూర్వీకులు పెద్దలు మనకోసం చేసిన త్యాగాలను స్మరిస్తూ దేశం కోసం ధర్మం కోసం జీవించాలని సందేశం ఇచ్చారు అని తెలిపారు

# ఐదేళ్ల బాలుడిని దారుణంగా హత్య చేసిన తల్లి, ప్రియుడి అరెస్ట్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త:


ఐదేళ్ల బాలుడిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన కామారెడ్డిలో కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగు చూశాయి. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కన్నతల్లే తన ప్రియుడిని పురమాయించి హత్య చేయించిందని తేలింది.ఈ మేరకు కామారెడ్డి పట్టణ సీఐ నరహరి శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం.. రాజంపేటకు చెందిన రజిత అలియాస్ లక్ష్మీకి ఆర్గొండ గ్రామానికి చెందిన భాస్కర్?తో 2014లో వివాహం అయింది. వీరికి ఐదేళ్ల కుమారుడు శ్రావణ్, ఎనిమిదేళ్ల కూతురు సమీరా ఉన్నారు. అయితే భర్తతో గొడవల కారణంగా ఆరు నెలల క్రితం రజిత(లక్ష్మీ) తన ఇద్దరు పిల్లలతో కలిసి శ్రీరాంనగర్ కాలనిలో ఉంటోంది. ఆమె కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్?లో స్వీపర్?గా పని చేస్తోంది. ఈ క్రమంలో స్థానికంగా ఉండే లక్ష్మీనర్సింలు అనే వ్యక్తితో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది.కాగా, వివాహేతర సంబంధానికి తన కొడుకు అడ్డుగా ఉన్నాడని లక్ష్మీనర్సింలుతో కలిసి ఆమె పన్నాగం పన్నింది. ఎప్పటిలాగే శు క్రవారం విధులకు లక్ష్మీ వెళ్ళగానే సాయంత్రం సమయంలో శ్రావణ్(5)?ను గొంతు పిసికి, నోరు-ముక్కు మూసి నేలకేసి కొట్టి కంట్లో కారం చల్లి దారుణంగా హత్య చేశాడు.
ఈ విషయమై రాజంపేటకు చెందిన లక్ష్మీ బాబాయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.
పోలీసుల విచారణలో వివాహేతర సంబంధమే శ్రావణ్ హత్యకు కారణమని తేలడంతో లక్ష్మీతో పాటు లక్ష్మీనర్సింలు ను అరెస్టు చేసి రిమాండ్?కు తరలించినట్లు సీఐ తెలిపారు.




# వేములవాడ పద్మశాలి సంఘం గౌరవ సలహాదారుగా యెల్ల పోశెట్టి ఎన్నిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## పద్మశాలి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం: పోశెట్టికి ధృవీకరణ పత్రం అందజేత



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం నూతన పాలక వర్గాన్ని ప్యానల్ వారీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోన్-3 పరిధిలో రెండేళ్ల కాలపరిమితికి గాను రాష్ట్ర కళాకారుల సంఘం కన్వీనర్ యెల్ల పోశెట్టిని గౌరవ సలహాదారుగా కుల బాంధవులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి బూర సదానందం ఆయనకు ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాంపల్లి వెంకట రమణతో పాటు పాలకవర్గ సభ్యులను కులస్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ, 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్, పద్మశాలి కుల బాంధవులు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి కుల అభ్యున్నతికి, ఐక్యతకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక అధికారులు సూచించిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆస్తి ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చని కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు అన్నారు

కొవ్వూరు పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఆదివారం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొవ్వూరు పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ హాస్పిటల్ షకీన ట్రూ లైఫ్, శ్రీ శివ సాయి నర్సింగ్ హోమ్ ఆసుపత్రి వైద్యులకు నర్సులకు సిబ్బందికి ప్రజలకు కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అగ్ని ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలి అని ప్రాక్టికల్ గా డెమో చేసి చూపించారు. ఈ సందర్భంగా కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు వైద్యులకు నర్సులకు సిబ్బందికి ప్రజలకు అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు ఎలా ఎదురుకోవాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలను తెలియజేశారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సురక్షితంగా బయటికి తరలించే విధానం అగ్నిమాపక యంత్రాలను ఉపయోగించే విధానం పై ఆసుపత్రిలో విద్యుత్ కి సంబంధించిన అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉందన్న ఎప్పటికప్పుడు ఎలక్ట్రికల్ పరికరాలు నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లిఫ్ట్ ను ఉపయోగించ కూడదని మెట్లు మార్గం ద్వారా బయటికి రావాలని ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. అనంతరం గ్యాస్ అగ్ని ప్రమాదాలు ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. ప్రతి ఇంట్లో గ్యాస్



సిలిండర్ తెచ్చిన వెంటనే రెగ్యులేటర్ దగ్గర నీళ్లు పోసి గ్యాస్ లీక్ అవుతుందో లేదో చెక్ చేయాలని గ్యాస్ బండ వద్ద మంటలు వస్తే సి ఓ 2 అగ్రిమాపక యంత్రాన్ని ఉపయోగించాలని ప్రతి ఒక్కరు దీన్ని కొనుగోలు చేసి వంట గదిలో ఉంచుకోవాలని గ్యాస్ ట్యూబ్ దగ్గర అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తడిగుడ్డతో మంటను ఆర్పాలని రెగ్యులేటర్ మంట వస్తే బకెట్ లేదా తడిగుడ్డతో ఆర్పవచ్చినని తెలియజేశారు. నర్సులు సిబ్బందితో ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు గ్యాస్ అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలో ప్రాక్టికల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నర్సులు వైద్యసిబ్బంది ప్రజలు ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ లో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం






## హిందూ చైతన్యమే భారత సంక్షేమం.. రాధా మనోహర్ దాస్

**నీలగిరి వార్తా ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లో ఆదివారం ఉదయం బృందావన్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. హైదర్ నగర్ లోని రామ్ నరేష్ నగర్ బృందావన్ కాలనీ నందమూరి నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, మిత్ర హిల్స్ ప్రశాంత్ నగర్, జై భారత్ నగర్ నాగార్జున హోమ్స్, వర్టెక్స్ గేటెడ్ కమ్యూనిటీల నుంచి సుమారుగా 1500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.మహిళలు బాల బాలికలు ఉత్సాహంతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. హిందూ ధర్మం గురించి మన భావితరాలకు తెలియజేయడం మనందరి కర్తవ్యం అని ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన రాధా మనోహర్ దాస్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రిఫ్లెక్షన్ భారత్ సీఈవో అమోఘ్ దేశపతి, ప్రముఖ పాత్రికేయురాలు దేవికా రెడ్డి , అలాగే ఆర్ వాయిస్ సీఈఓ జర్నలిస్ట్ నవత పాల్గొని ప్రస్తుతం హిందువులు ఎదుర్కొంటున్న సవాళ్లు వాటిని అధిగమించటానికి అనుసరించాల్సిన విధానాల గురించి తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ 100 సం. ప్రస్థానం గురించి సంఘ ప్రచారకులు ఉసులమూర్తి వాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారబోయిన రవికుమార్ యాదవ్, వీరు యాదవ్, అంబదాస్, సునీల్ రెడ్డి,వెలగ శ్రీనివాస్ లక్ష్మి, రవికుమార్, ఎన్ వెంకట్, హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డా. రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు స్వాగత సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ఆరోగ్య శిబిరం విజయవంతం






## జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## ప్రముఖ డాక్టర్ శ్రవణ్ కుమార్

## 100 మంది జర్నలిస్టులకు వైద్య పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త:**

ఆదివారం జిల్లా కేంద్రంలోని లిమ్రా ఫంక్షన్ హాల్ లో శ్రీ లక్ష్మీ హాస్పిటల్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా ఉచితంగా జర్నలిస్టు ల మెగా హెల్త్ క్యాంప్ లో పట్టణంలోని శ్రీ లక్ష్మీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు నా వంతు వైద్యం ద్వారా సహకారం ఎల్లవేళల అందిస్తామన్నారు.జర్నలిస్టులు తమ వృత్తిలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రస్తుతం వేసవికాలంలో వడదెబ్బ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్యం బాగుంటేనే వార్తల సేకరణకు సాధ్యమవుతుందని మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం పట్ల జర్నలిస్టుల సంఘ నాయకులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. జర్నలిస్టులు పని ఒత్తిడి తో ఉన్న జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్ జర్నలిస్టుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి తన వంతు సహకారంగా ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను ఇవ్వడం హర్షనీయమన్నారు. వైద్యులకు అన్నివేళలా అండదండలుగా ఉంటూ తమ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు మాట్లాడుతూ జర్నలిస్టులు పని భారంతో తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎన్ యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్ మాట్లాడుతూ డాక్టర్ సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ ముఖ్య నాయకులకు కామారెడ్డి లో జర్నలిస్టుల ఇండ్ల విషయమై కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నదని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ద్వారా ఇండ్ల స్థలాలవిషయమై దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించడంలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంతమందికి ఇవ్వడం జరిగిందని మళ్లీ కాంగ్రెస్ షబ్బీర్ అలీ సహకారంతో పట్టణ జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అందించడంతోపాటు ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి అదేవిధంగాకృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల సంఘ నాయకులు అందరు కలిసి సమిష్టిగా ప్రభుత్వ నుంచి ఇళ్ల స్థలాలు పొందేందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్,ఎలక్ట్రానికి మీడియా శ్రీనివాస్ లు డాక్టర్ శ్రావణ్ కుమార్ సేవలు మరువలేనివన్నారు.ఈ కార్యక్రమంలోఎన్ యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రనాథ్, టిడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్, కృష్ణ, ఉర్దూ దినపత్రిక సియాసాత్ జావిద్ అలీ, సీనియర్ జర్నలిస్ట్ అరిమిశెట్టి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, సత్యం, కోయల్కర్ కన్నయ్య లక్క పత్ని గంగాధర్, జర్నలిస్టు నాయకులు నక్క సిద్ధిరాములు, గర్దాస్ శేఖర్, సడక్ సునీల్ ,ఇంజమూరి వెంకటేశ్వర్లు, ముసర్ల శ్రీనివాసరెడ్డి, సంగరాజు, ముదాం వెంకటేశ్వర్లు, ముదాం శంకర్, వేల్పుగొండ రాజు, రమణ, దిశ రాజు, సురేష్, గోవర్ధన్, కౌసర్ శ్రీకాంత్ రెడ్డి, మజీద్ కౌసర్ అలీ అన్వర్ హరీష్, ఇంజమూరు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం హాజరైన సీనియర్ జర్నలిస్టులను డాక్టర్ శ్రావణ్ కుమార్ శాలువ కప్పి మెమెంటో తో సన్మానించారు.

జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందించినందుకు శ్రీ లక్ష్మీ హాస్పిటల్,డాక్టర్ శ్రావణ్ కుమార్ ను శాలువా కప్పి మెమంటోతో సన్మానం చేశారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

.కొవ్వూరు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం గా క్షేమంగా ఉండాలని కోరుతూ ఆదివారం కొవ్వూరు వారాహి మాత అమ్మవారి కి కొవ్వూరు ఇంచార్జ్ టీవీ రామారావు ప్రత్యేక అభిషేకాలు పూజలు చేయించారు.

పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురై హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారాహి దేవి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా ఉండాలని జనసేన నాయకులు, కార్యకర్తలు వారాహిమాతకు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా టీవీ రామారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారాహిమాతకు ప్రత్యేక అభిషేకాలు పూజలు జరిపించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజవర్గ జనసేన నాయకులు వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల వేడుకకు తరలి వెళ్లిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

తాళ్లపూడి భారతీయ సాంప్రదానికి కనుగుణంగా ప్రతి పౌరుడు హిందూ మతం పట్ల విశ్వాసం కలిగి ఉండాలని యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాజమండ్రి మంజీరా కన్వెన్షన్ హాల్ వద్ద వైభవ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేసారు. తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో జరిగిన వైభవ్ భారత్ కార్యక్రమంలో అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. తాళ్లపూడి నుండి అన్నదేవరపేట గ్రామానికి చెందిన యువ నేత అల్లూరి విక్రమాదిత్య పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, మన వంతు భాగస్వామ్యం కలిగి ఉండాలని కోరారు. జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ బొర్ర శ్రీరామమూర్తి, ఖండా కార్యవాహ అడ్డా శ్రీరామ్ మోహన్ లతో పాటు ఈ కార్యక్రమంలో విక్రమాదిత్య, తాళ్లపూడి మాజీ ఎంపిటిసి పెదపాటి కృష్ణమోహన్, జనసేన పార్టీ నాయకులు చెవ్వూరి రాము, కరిబండి త్రినాద్ స్వామి, మానవతా అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్, మండలం నుంచి అనేకమంది ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల వైద్య చికిత్సకి ఆర్థిక భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కొవ్వూరు మండలం లో ఒకరికి తాళ్లపూడి మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనింది నుండి మంజూరైన 6,14,653- ల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సంధర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ తాళ్లపూడి మండల నాయకులు సిద్దా దుర్గాప్రసాద్, కైగాల శ్రీనివాస్, దండమూడి శేషు కొప్పాక కోట్నిస్ వేమగిరి వెంకట్రావు వరిగేటి కాంతరాజు మద్దుకూరి శీను కూటమి నాయకులు



# ఎంత ఎదిగినా మన సంస్కృతి, సంప్రదాయాలను మరవొద్దు





### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )**

**కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 - గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ పద్మావతి కన్వెన్షన్ సెంటర్ నందు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 ఏళ్లను పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఎంత ఎదిగినా మన సంస్కృతి, సంప్రదాయాలను మనం మరిచిపోవద్దని, నేటి యువత ఆధునికతను అందిపుచ్చుకుంటూ మన సంస్కృతి, సంప్రదాయాలనుభవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, యోగాధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హిందూ ధర్మ ప్రచారకులు బోధన్ శ్రీ ఉదయ్ మహారాజ్ స్వామీజీ, తత్వ స్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీమతి హిమబిందు, జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మావుదూరి సూర్యనారాయణమూర్తి, అధ్యక్షులు మినుముల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి చింత శివరాజ్, కోశాధికారి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, సలహాదారులు పగిడి శంకర్ రెడ్డి, సోమిరెడ్డి, టీ.వి.శ్రీను, కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, వి. ప్రసాద్ రెడ్డి, నారెడ్డి పూలమ్మ, యాదగిరి రెడ్డి, యాం సాగర్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు అడ్వకేట్ కమలాకర్, చెట్ల వెంకటేష్, నగేష్, సాయిబాబా, బోయిని మహేష్, శ్రవణ్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేయనున్న

### బి ఆర్ ఎస్ మండల నాయకులు

### బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల పురుషోత్తం చారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**



నవాబుపేట్ మండల నాయకులకు బి ఆర్ యస్.కుటుంబ సభ్యులకు తెలియజేయునది ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిన కారణంగా ఆడపిల్లలకు 25 వేల రూపాయలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చదువు కున్న ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తా అని రైతుబంధును ఎగ నామం పెట్టడం గురించి పెన్షన్ వృద్ధులకు 4000 ఇస్తానని ఇవ్వకపోవడం గురించి వికలాంగుల 6000వేల పెన్షన్ ఇస్తానని ఇవ్వకపోవడం ఆరు గ్యారెంటీలు 420హామీల్లో ఒకటి కూడా సరిగా నెరవేర్చకపోవడం గురించి రేపు నవపేట్ మండల్ లో ఎమ్మార్వో ఆఫీస్ లో ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతి పత్రం మన పార్టీ తరఫున ఇవ్వడం జరుగుతుంది ప్రతి బి ఆర్ఎస్ కార్యకర్తలు మండల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బి ఆర్ఎస్ ముఖ్య నాయకులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అందరూ ఉదయం 10:30 కు ఎమ్మార్వో ఆఫీస్ కాడికి రాగలరు.

# పాడి గేదెల పథకం దరఖాస్తు గడువు 23/04/2026 వరకు పొడిగింపు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



వికారాబాద్ జిల్లాలో షెడ్యూల్డ్ కులముల సేవ సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26 అమలు చేస్తున్న పాడి గేదెల పథకానికి దరఖాస్తుల గడువును రాష్ట ఎస్.సి కార్పొరేషన్ పొడిగించడశీ జరిగింది. మొదట నిర్ణయించిన గడువు 16.04.2026 ముగియడంతో, ఇప్పుడు ఏప్రిల్ 23, 2026 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం 10 గుంటల వ్యవసాయ భూమి గల షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులు అధికారిక పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి కల్పించారు.అనంతరం, దరఖాస్తు ప్రతిని డౌన్లోడ్ చేసుకొని అవసరమైన పత్రాలను జత చేసి ఎంపిడిఓ కార్యాలయం లేదా పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ. బాబు మోజెస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.సి. కార్పొరేషన్ తెలియజేశారు.

# వర్గ, సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి నివాళి..

### యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

దేశంలో ఉన్న అసమానతలను తొలగించడానికి వర్గ,సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహ్మద్ గౌస్ కి నివాళి అర్పించడమే అని యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్ అన్నారు. యంసిపిఐ(యు) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ 5వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్, ముజఫర్ అహ్మద్ నగర్ లోని ఎం సి పి ఐ యు ఆఫీస్ తాండ్ర రామచంద్రయ్య భవన్ లో మహమ్మద్ గౌస్ కి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... మనదేశంలో తరతరాలుగా దోపిడి వ్యవస్థతో పాటు కుల,మత అణిచివేత అసమానతల వ్యవస్థ ఉందని అన్నారు. దోపిడి,అవినీతి రహిత భారత సమాజం ఉండే విధంగా విప్లవం సాధించాలంటే మనిషి మనిషికి అడ్డుగోడలుగా ఉన్న కుల వ్యవస్థను రూపుమాపాలని అప్పుడే సమానత్వంతో కూడిన వ్యవస్థ సాధ్యమైతుందని కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశించారని అన్నారు. అందుకు యంసిపిఐ(యు) కార్యక్రమంలో భాగంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఐక్య కోసం ఆయన నిరంతరం తపించారని గుర్తు చేశారు. అలాగే వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు,అమర జీవులు కామ్రేడ్స్ మద్ది కాయల ఓంకార్,భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి ఎన్) ల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూనే భారతదేశంలో వర్గ,సామాజిక పోరాటాల బలోపేతానికి తన చివరి వరకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మనువాద మతోన్మాద చర్యలకు, రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలంటే



దేశంలో,రాష్ట్రంలో వర్గ,సామాజిక జమిలి పోరాటాలు బలోపేతం కావాలని అన్నారు. కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కూడా ఇదే ఆశించి చివరి వరకు అలుపెరగకుండా కృషి చేశారని అన్నారు. వర్గ సామాజిక జమిలి పోరాటాల బలోపేతమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి మనం అర్పించే ఘనమైన నివాళి అని ముగించారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య , వనం సుధాకర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి.భాగ్యమ్మ,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు,పి యాదగిరి,ఎస్ లక్ష్మణ్ శ్యాంసుందర్, పార్టీ సభ్యులు కే రాజు, జి శివాని, అప్సర్ బేగం,వి.రాధ,బి రవి, ఎం రాములు, ఎస్ రాజు, గురువయ్య, కే చొక్కాం, డప్పు రాజు, ఎం నరసింహ, తదితరులు హాజరై మహమ్మద్ గౌస్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన

### చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పెట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో లబ్ధిదారుడు పోతురాజు రాధాకృష్ణ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్అనంతరం చిట్టిగిద్ద గ్రామంలోని మెథడిస్ట్ చర్చ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా.మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..ఈ కార్యక్రమంలో నవాబ్ పెట్ మండలం అధ్యక్షులు వెంకటయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , నవాబ్ పేట సర్పంచ్ నరసింహ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్ , చించల్ పెట్ సర్పంచ్ అనంత రాములు ,శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి , బందయ్య గౌడ్ , దయాకర్ రెడ్డి , శేఖర్ ,తిప్పు సుల్తాన్ ,సంగమేశ్ ,ప్రసాద్ ,మన్నెయ్యా ,ఉప సర్పంచ్ లు మల్లేష్ ,రాజు ,మహేందర్ రెడ్డి ,రాజు ,రాములు, త్యాగ రాజు,సందీప్ , పర్మయ్య ,జంగయ్య ,శ్యాంకిషోర్ ,విష్ణు వర్ధన్ ,రాహుల్ ,ప్రభాకర్ రెడ్డి ,పాండు రంగా రెడ్డి ,వెంకయ్య , మీరజ్ ,అమీర్ , బబ్లూ,భుజంగం,గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కూకట్‌పల్లిలో ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు..





**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బిజెపి సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు , హర్షణ పల్లి సూర్యరావు, మాధవరం కాంతారావు, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని,ప్రజాసేవలో నిత్యం ముందుండే నాయకుడిగా పేరుపొందిన రాజేశ్వరరావు కి వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, సంఘసేవకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు ప్రత్యేకంగా హాజరై తమ అభిమానం వ్యక్తం చేస్తూ రాజేశ్వరరావు ని ఘనంగా సత్కరించారు. సమాజ సేవలో ఎల్లప్పుడూ అట్టడుగు వర్గాల కోసం నిలబడే నాయకుడిగా ఆయనను కొనియాడారు. బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొని ఆశీర్వచనాలు అందజేసి, సమాజంలో అన్ని వర్గాలను సమానంగా గౌరవించే నాయకుడిగా అభినందించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా నాయకులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు తదితరులు కార్యక్రమానికి హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరి మనసులను గెలుచుకున్న నాయకుడిగా రాజేశ్వరరావు పై ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు భారీగా నినాదాలు చేస్తూ వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తెచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రాజేశ్వరరావు గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. పేద ప్రజలకు సహాయం చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, వైద్య సహాయం కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని, ఆయన నాయకత్వం కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ ఆశాకిరణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ తనపై ప్రేమాభిమానాలు చూపించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజల కోసం మరింత శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం రాజేశ్వరరావు పై ప్రజల అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. ఈవేడుకలు కూకట్‌పల్లిలో విశేష ఆకర్షణగా నిలిచాయి.

# చింతకుంట్ల వాసి ఈరిగి నగేష్ కు 30,000 ఆర్థిక సాయం

దేవరకొండ నీలగిరి వార్త

ఆపదలో ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు .కొండమల్లేపల్లి మండల పరిధిలో చింతకుంట్ల గ్రామానికి చెందిన ఇరిగి బొందయ్య కుంబానికి 30,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసిన దూదిపాల శ్రీనివాస్ రెడ్డి , టిపిసిసి సభ్యులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ డా"దూదిపాల వేణుధర్ రెడ్డి చింతకుంట్ల గ్రామానికి చెందిన ఇరిగి బొందయ్య గత శనివారం మరణించడం జరిగింది.ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి, బొందయ్య కొడుకు అయిన ఇరిగి నాగేష్ కి 30,000/- శ్రీనివాస్ రెడ్డి దూదిపాల వేణుధర్ రెడ్డి ఆర్థిక సహాయం చేసి భరోసా కల్పించడం జరిగింది.బొందయ్య తన చివరి శ్వాస వరకు ట్రాక్టర్ డ్రైవర్ వృత్తిని జీవనాధారంగా చేసుకొని కుటుంబం కోసం పాటు పడ్డారని డాక్టర్ వేణుధర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు .ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డు మెంబర్ కలగోని రమేష్, శవ్వ మదార్,ఎదుళ్ళ ఎల్లయ్య,



ఎదుళ్ళ కృష్ణయ్య, ఎదుళ్ళ యేసయ్య, ఎదుళ్ళ గోవింద్, పంది నాగేష్, ఎదుళ్ళ బుచ్చయ్య పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి**

దేవరకొండ నీలగిరి వార్త

మహిళా సాధికారత ఆర్థిక రాజకీయ సమానత్వానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో వచ్చిందన్నారు. శ్రీమతి సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా దేశంలో ఉండబడే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికై అనేక సంస్కరణలు చేపట్టిన ధీశాలి అని కొనియాడారు. 40 సంవత్సరాల నుంచి ఉన్న బిజెపిలో ఒక్కరైనా అధ్యక్షులు మహిళలను చేశారా జాతీయ పార్లమెంటు కమిటీలో మహిళలు ఉన్నారా నేడు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిలో ఎంతమంది మహిళలు ఉన్నారని ప్రశ్నించారు .దేశ రాష్ట్రపతిగా ప్రతిభా పాటేల్ ను రాష్ట్రపతి చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు నేడు పార్లమెంటులో కుట్రపూరితంగా మోడీ ప్రవేశపెట్టిన బిల్లు విగిపోవడానికి బిజెపి ఫాసిస్టు విధానాలు కారణమన్నారు! డీలిమిటేషన్ లో మహిళల బిల్లులను తీసుకురావడం పెద్ద కుట్రగా అభివర్ణించారు. 2023లో ఆమోదించిన మహిళా బిల్లును ఇప్పుడు ఉన్న పార్లమెంటు శాసనసభ సభ్యుల ఆధారంగా యధాతధంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి తన సామ్రాజ్యవాద కాంక్షతో చీకటి ఎజెండాను అమలు పరచడం ద్వారా దక్షిణా భారతదేశ మరియు చిన్న రాష్ట్రాలను దెబ్బతీయడానికి ఎన్నుకున్న రాజకీయ ఎత్తుగడ అని అలాంటి బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని 2023లో ఆమోదించిన బిల్లును యధాతధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మనువాదం ఆధారంగా ఏర్పడ్డ బిజెపి ఏనాటికి మహిళలను గౌరవించదని నేడు మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని మొసలి కన్నీరు కారుస్తున్న మోడీని దేశ మహిళలు నమ్మరని ఎద్దేవా చేశారు.



# ఎంపఏ మహమ్మద్ సమీ మృతి బాధాకరం





**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన ఎంఏ సమీ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో సమీ మృత దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, జనీబాబ, , పగిడిమర్రి సతీష్ తదితరులు ఉన్నారు.

# వెంకట్రాంపురం గ్రామపరిధిలోని ఎస్.ఎం.పేట చలివేంద్రం ఘన ప్రారంభం...!

**చలివేంద్రం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధికారప్రతినిధి వెన్నెపల్లి వీరబాబు**

**బాటసారులకు చల్లని ఉపశమనం..**

**రాయల వెంకటనాగేశ్వరావు స్మారకంగా సేవా కార్యక్రమం ఆదర్శనీయం..**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 19

మునగాల :మండలపరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఎస్ఎం పేట గ్రామంలో ఆదివారం మానవతా సేవకు నిలువెత్తు నిదర్శనంగా చలివేంద్రం ప్రారంభమైంది. కీర్తిశేషులు రాయల వెంకట నాగేశ్వరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాయల సతీష్,సాయికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఈచలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వెన్నెపల్లి వీరబాబు రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జాతీయ రహదారి వెంట ప్రయాణించే వాహనదారులు, బాటసారులు తీవ్రమైన దాహార్తితో ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ చలివేంద్రం వారికి ఎంతో ఉపశమనాన్ని అందించనుంది. ప్రత్యేకంగా శుభ్రమైన తాగునీరు, చల్లని నీరు అందించే విధంగా సదుపాయాలు కల్పించడం విశేషం.ఈసందర్భంగా వేన్నేపల్లి వీరబాబు మాట్లాడుతూ, రాయల వెంకట నాగేశ్వరావు స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు చేపట్టిన ఈసేవాకార్యక్రమం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సమాజానికి సేవ చేయాలనే తపనతో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు.అదేవిధంగా రాయల కుటుంబ సభ్యులు కూడా మాట్లాడుతూ, తమ తండ్రి సేవాభావాన్ని కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని మొదటిరోజుగా బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం సంతోషంగాఉందని తెలిపారు. వేసవి కాలమంతా నిరంతరంగా చల్లని తాగునీరు అందించేలా చలివేంద్రాన్ని నిర్వహిస్తామని చెప్పారు.గ్రామస్తులు మాట్లాడుతూ, రహదారి పక్కన ఇలాంటి చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుచి వచ్చే వారికి ఇది పెద్ద ఉపశమనంగా మారుతుందని






అభిప్రాయ పడ్డారు .ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు,మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా అక్కడ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలిశెట్టి బుచ్చి పాపయ్య,మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు లక్య నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎస్ ఎం పేట వార్డుసభ్యులు రాయల సాయికుమార్, మాజీవార్డు సభ్యులుకోలా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,బెల్లంకొండ రామారావు,మొక్క నాగరాజు, కోలా నరసయ్య, మందపల్లి నారాయణరావు, మేడం రాజు, రాయల వెంకట నరసమ్మ, లొడంగి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ లలో బిసిల వాటా తేల్చాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు, 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్**

నీలగిరి వార్త, సూర్యాపేట


మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ గాని ఇండియా కూటమి గాని వ్యతిరేకం కాదని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లోనే ఈ బిల్లు పాస్ అయిందని అయినప్పటికీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మహిళా రిజర్వేషన్ లు అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని, కానీ బీసీ మహిళల కు కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారని, అందుకు బిజెపి ఒప్పుకోలేదని ఆయన అన్నారు. 30 ఏళ్ల నుంచి ఈ బిల్లు పెండింగ్ లో ఉందని, అప్పట్లో శరద్ యాదవ్, లల్లు ప్రసాద్ యాదవ్ ములాయం సింగ్ యాదవులు బీసీ మహిళలకు రిజర్వేషన్ లు ఇవ్వాలని బిల్లు కు అడ్డు చెప్పారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని బిజెపి దుష్ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. బిసి మహిళకు రిజర్వేషన్ కల్పిస్తేనే తాము ఒప్పుకుంటామని 2023 లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధి తెలియజేశారని అన్నారు. ఇప్పుడు కొత్తగా బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టి కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్లలలో బీసీల వాటా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.



# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు

నీలగిరి వార్త, సూర్యాపేట

నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే తమ ముందున్న లక్ష్యమని సిటీ టాలెంట్ స్కూల్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం సిటీ టాలెంట్ పాఠశాలలో జరిగిన ఫేర్వెల్ వేడుకలలో ఆయన ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము గత 20 సంవత్సరాల నుండి విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ చాలా అవసరం అని అన్నారు. గురువులు చెప్పిన విధంగా నడుచుకున్న వారే జీవితంలో విజయం సాదిస్తారని అన్నారు. తమ పిల్లల ప్రోగ్రెస్ గురించి తల్లిదండ్రులు నిత్యం వారి క్లాస్ టీచర్ ను సంప్రదించవచ్చని ఆయన అన్నారు. తాము ఏనాడు కూడా అడ్మిషన్ల కొరకు ఇంటింటికి వెళ్ల లేదని, తమ పాఠశాల యొక్క ఫలితాలను చూసే తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పిస్తారని ఆయన అన్నారు. విద్యార్థులు పాఠశాల నుంచి వెళ్లిన తర్వాత కూడా తమ జీవితంలో వారు ఎప్పుడైనా సరే ఏ విధమైన సహాయం అవసరం ఉన్న తమను సంప్రదించవచ్చని , తప్పనిసరిగా సలహాలు సూచనలు ఎల్లప్పుడూ అందజేస్తామని చెప్పారు. జీవితంలో విజయం సాధించడం లో సంతృప్తి ఉంటుందని, విజయంలో సంతోషం ఉండకపోవచ్చు కానీ సంతోషంగా జీవించే వారిని విజయం వరిస్తుందని ఆయన చెప్పారు. నేటి విద్యార్థులు సోషల్ మీడియా పట్ల ఎక్కువ ఆకర్షితులు అవుతున్నారని, వారు చదువుకునే సమయంలో సోషల్ మీడియాకి సెల్ఫోన్ లకు దూరంగా ఉండటం చాలా మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మురళీధర్, ఎలైట్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్, న్యూ విజన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# మాజీమంత్రి హరీష్ రావు కు పూల మొక్కను అందించి సన్మానించిన కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సాగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి వెళ్తూ ఆదివారం కొండమల్లేపల్లిలో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, దేవరకొండ పట్టణానికి చెందిన 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్లా నాయక్ మాజీ మంత్రిని ఆదివారం కొండమల్లేపల్లిలో కలిసి పూల మొక్క అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజల గుండెచప్పుడు బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తల హాజరు కావాలని తెలిపారు. వారి వెంట పార్టీ కార్యకర్తలు తదితరులు.



## తెలంగాణరాష్ట్ర రైతుసంఘం సూర్యాపేట జిల్లాసహాయ కార్యదర్శిగా మెదరమెట్ల వెంకటేశ్వర్రావు ఏకగ్రీవ ఎన్నిక

**మునగాల,ప్రతినిధి నీలగిరి వార్త: ఏప్రిల్ 19**



మునగాల:తెలంగాణరాష్ట్రరైతు సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం జిల్లా పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రరైతుసంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల్లో,మహాసభకు హాజరైన రైతు సంఘం ప్రతినిధులు తనను సూర్యాపేట జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు, మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా, కొక్కిరేణి పిఎసిఎస్ చైర్మన్ గా సుదీర్ఘకాలం పనిచేస్తూ మండలంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజాఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ రైతు సంఘం బలోపేతం కోసం పనిచేస్తున్న తనను జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్న రైతుసంఘం ప్రతినిధులకుఆయన ఈసందర్భంగా విప్లవ ధన్యవాదాలు తెలిపారు,రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం నిర్వహించే రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూక్షేత్రస్థాయిలో రైతుల్ని సమీకరించి రైతు పండించిన పంటకుగిట్టుబాటు ధర కోసం, కనీసం మద్దతు ధర కోసం, పెండింగ్లో ఉన్న బస్తాకు 500 రూపాయలబోనస్ నిధుల విడుదల కోసం, రైతుబంధు, రైతు బీమా తదితర అంశాలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ముందుకుసాగుతానని ఆయన ఈసందర్భంగా తెలిపారు,

## బాల్య స్నేహితుడికి అండగా నిలిచి50,000/నగదును అందజేసిన చిన్ననాటి మిత్రులు1999-2003

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 19**

మునగాల: మండలపరిధిలోని నర్సింహులగూడెం జిల్లాపరిషత్ పాఠశాలనందు చదువుకున్న1999 2003 ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకుచదువుకున్నబాల్య స్నేహితులలో ఒకరైన నరసింహులగూడెం గ్రామానికి చెందిన షేక్ రఫీ జీవిత భాగస్వామి షేక్ సైదాబీ,ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులుబాల్య స్నేహితుడి కుటుంబానికి అక్షరాల 50,000/ వేలరూపాయలనగదుఅందించారుఈకార్యక్రమంలో బాల్య స్నేహితులు మాట్లాడుతూ, స్నేహం కన్నా గొప్ప బంధం మరొకటి లేదు అన్నారు.తమతో పాటు చదువుకున్న బాల్య మిత్రులను తమ కుటుంబముగా భావిస్తున్నాము అన్నారు.బాల్యమిత్రులలో ఎవరికి ఏ కష్టం వచ్చినా గతంలో కూడా అండగా నిలిచాము అన్నారు.భవిష్యత్తులో కూడా బల్యమిత్రులలో ఎవరికి ఏ కష్టంవచ్చినాఅండగానిలబడతామన్నారు.బాల్య మిత్రుడు షేక్ రఫీ,కి వారి కుటుంబానికి మనోధయాన్ని భరోసాని ఇచ్చారు.భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా,బాల్య మిత్రులుగా మేము అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు,



## మేథాశక్తికి చెస్ దోహదపడుతుంది

### జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

విద్యార్థుల మేథాశక్తికి, మానసిక ఉల్లాసానికి చెస్ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్, సతీష్ కుమార్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 7,11,19 బాల,బాలికలకు చెస్ టోర్నమెంట్ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలని కోరారు. అండర్ 19 బాలుర విభాగంలో నితిన్ దక్షిత్, గౌతమ్ కృష్ణ, బాలికల విభాగంలో చిద్విలాసిని, రమ్య, అనంతక్ష్మిలు గెలుపొందారు. . అండర్ 11 బాలుర విభాగంలో జతిన్ రెడ్డి, హర్షవర్ధన్, చరిత్, బాలికల విభాగంలో సోని, అసిఫాలు గెలుపొందారు. అండర్ 7 బాలుర విభాగంలో హిమాంశ్, నిత్విక్, బాలికల విభాగంలో నిత్విక, తిక్సానాలు విజయం సాధించారు. వారికి షీల్డ్ లు , మెమెంటోలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కోశాధికారి నవిల వెంకట మురళి, జిల్లా సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్, చీఫ్ ఆర్బిటర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారావు, నవిల రజిని కుమార్, ఖాసీం,కుక్కడపు భిక్షం గౌడ్,ముత్యాల అనీల్, కళ్యాణ్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల ముంగిటకు కార్పొరేట్ వైద్యం.

**ఆపదలో అండగా స్వర్ణభారతి ట్రస్ట్ దాతృత్వం.**

**పేదలకు స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం.**

**జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు..**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 19**

మునగాల:నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ శ్రీకర ఆసుపత్రి నిపుణులు ఆర్థోపెడిక్ సేవలు అందించగా, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు ఇరువురు కలిసి 485 మంది రోగులను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం గొప్ప విషయమని అందుకుగాను ఎంతో సేవ చేస్తున్న ట్రస్ట్ సభ్యులను కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యులు భరత్ రెడ్డి, కృష్ణ చైతన్యాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమరి సత్తిబాబు, ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు,సంయుక్త కార్యదర్శి యాదా సుధాకర్,ట్రస్ట్ స్వయం సేవక్ సభ్యులుచీదేళ్ళహనుమంతరావు,దేవరశెట్టి శంకర్రావు,కాళంగివెంకటేశ్వర్లు, నాగుబండి పురుషోత్తం, పొత్తుమూర్తు విద్యాసాగర్,ట్రస్ట్ సందానకర్త వెంపటి వెంకట రమణ,వంగవీటి రంగారావు,ట్రస్ట్ యువత విభాగం నాయకులు గుడుగుంట్ల సాయి,పైడిమర్రి సతీష్,మహిళా విభాగ నాయకులు వంకాయల స్వాతి,వంగవీటి సత్య,నాగరాని. అన్నం పుష్ప, కోత్తూరి విజయ,కందిబండ విజయ, నాగుబండి రమాదేవి, తదితరులు పాల్గొనారు.





## అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల జీవనం సంక్షోభంలో

# కలకోవ గ్రామంలో సమస్యల మోత

**మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 19:**


మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ప్రాథమిక సౌకర్యాలే అందక పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన పథకాలు నేలమట్టం కావడంతో గ్రామస్తుల్లో ఆగ్రహం పెరుగుతోంది. పలుమార్లు అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో గ్రామంలో అసంతృప్తి వాతావరణం నెలకొంది. డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు విద్యుత్ లేక మూడు సంవత్సరాలుగా ఇబ్బందులు..
గ్రామంలో 2023లో నిర్మించిన 40 డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు. అయితే, గృహప్రవేశాలు జరిగి మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ ఇండ్లకు విద్యుత్ సరఫరా అందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు చీకట్లోనే జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలు చదువుకోవడం కష్టమవుతుండగా, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో కాంతి లేకపోవడం వల్ల మహిళలు మరింత భయాందోళనలకు గురవుతున్నారు.

**శాఖల మధ్య తలెత్తిన బాధ్యతల పోరు**

విద్యుత్ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించగా, విద్యుత్ శాఖ అధికారులు కాంట్రాక్టర్పై బాధ్యత నెట్టివేస్తుండగా, హౌసింగ్ శాఖ అధికారులు తమకేమీ సంబంధం లేదంటూ తప్పించుకుంటున్నారు.
విద్యుత్ కనెక్షన్ల కోసం సుమారు రూ. 2.5 లక్షలు మంజూరు అయినప్పటికీ, ఆ నిధులు ఉపయోగంలోకి రాకపోవడం, పనులు ముందుకు సాగకపోవడం అనుమానాలకు తావిస్తోంది. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**పాములు, తేళ్ల బెడద -- ప్రాణాలకు ముప్పు**

విద్యుత్ లేకపోవడంతో రాత్రివేళ డబుల్ బెడ్ రూమ్ గృహాలు మొత్తం చీకటిలో మునిగిపోతోంది. దీంతో పాములు, తేళ్లు ఇళ్లలోకి చొరబడే ప్రమాదం పెరిగింది. ఇప్పటికే పలుసార్లు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎప్పుడెప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో గడుపుతున్నారు.





**ప్రజల ఆగ్రహం -- సమాధానం చెప్పేది ఎవరు..**

“ఇళ్లను ఇచ్చి విద్యుత్ ఇవ్వకపోతే ప్రయోజనం ఏమిటి?”, “ప్రాణాలకు ప్రమాదం ఏర్పడితే బాధ్యత ఎవరిది?” అంటూ గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిమాండ్**

కలకోవ గ్రామంలోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు కల్పించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.( పభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే కేవలం ఇళ్ల నిర్మాణం సరిపోదు. వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ప్రజల జీవనం మరింత కష్టాల్లో పడుతుంది అనే దానికి కలకోవ గ్రామ పరిస్థితి నిదర్శనం. గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, మాజీ సర్పంచ్ సిర్రా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీనాయకులు పనస శంకర్, పనస అంజయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన

**మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త:**

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో నీ సాయి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పెరిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బాలికల వసతి గృహ శంకుస్థాపన మహోత్సవం కార్యక్రమం లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తో పాటు అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ నేను చదువుకునే సమయంలో నాకు అన్నం పెట్టి కడుపు నింపిన హాస్టల్ పెరిక హాస్టల్. సాహసం ఐక్యత మేధావులకు పెరిక కులం పెట్టింది పేరు. చిన్న కులమే అయినా సాహసానికి మారు పేరు. ఆడ పిల్లల హాస్టల్ ఎల్బీనగర్ నియోజకవర్గం లో మనసురాబాద్ డివిజన్ సరస్వతి నగర్ కాలనీలో మంచి ప్లేస్ లో నిర్మించుతున్నారు.ఇప్పుడు ఇలాంటివి చాలా అవసరం. చోదక శక్తిగా ఉండే కులం పెరిక కులం. హమ్ కిసీసే కమ్ నహీ అనేలా ఉండాలి. సాహసానికి త్యాగానికి ఐఖ్యతకు మారుపేరు పెరిక కులం. కానీ 2.3 లక్షల మంది పెరిక కులంలో ఉన్నారు అని కులగణనలో ప్రకటించారు. నా మొదటి బడ్జెట్ ను కూర్పు చేసింది అల్లం నారాయణ, గటిక విజయ్ కుమార్. మంచి ప్లేస్ లో హాస్టల్ కడుతున్నారు. ఇప్పుడు మగ పిల్లల కంటే ఎక్కువ ఆడపిల్లలు చదువుతున్నారు. కప్పుడు మగ పిల్లలకోసం తాపత్రయం పడేవారు కానీ ఈరోజు ఆడపిల్లలు పుట్టాలని కోరుకుంటున్నారు. బాలికల హాస్టల్ మంచి సంస్కృతి సంప్రదాయాలు అందిస్తూ ఆడపిల్లల చదువుకు తోడ్పడాలని కోరుకుంటున్నాను. పెరిక కులం చోదక శక్తి ఉన్న కులం.ఎవరికీ తక్కువ కాదు హమ్ కిసీసే కమ్ నహీ అన్నట్టు ఉండాలి. మిమ్ముల్ని చూసి సమాజం గర్వపడాలి మిగతా కులాల వారు ధైర్యం తెచ్చుకోవాలి. నేను మీ కుటుంబంలో ఒక సభ్యుని ఎంపీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ లో పెరిక వారు 99 శాతం మంది ఓటు వేశారు. ఎంతో మందితో ఓటు వేయించారు. పిలిస్తే పలికే బిడ్డగా ఉంటాను. ఎక్కడ ఏ అవసరం ఉన్నా ముందు ఉంటాను. ఈ కులం ఇంకా గొప్పగా ఎదగాలి. రాజకీయంగా ఎదిగి సమాజంలో గొప్ప పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను.



# మాదిగలకు 11% రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా. పిడమర్తి రవి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 19:**

తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్దది అని, దాదాపు 37 లక్షల జనాభా ఉందని, 11% ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలు ఐదు మంది మాత్రమే ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్సీ లేరని, నామినేటర్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఇకపై ప్రభుత్వం ఇచ్చే ఏ నియమకాలవైనా మాదిగలకు 11% వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న నామినేటెడ్ పోస్టులలో, జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మధిర మా మాదిగల ఆత్మ గౌరవం టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్మధిర మాదిగల ఆత్మగౌరవమని టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణనచేయించి ఆ నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలందరికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతా భివందనాలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఉందని, ఖమ్మం జిల్లాలో 2 లక్షలకు పైగా అతిపెద్ద కులంగా ఉందని అన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01 శాతం, సత్తుపల్లిలో మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. జిల్లాలో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మధిరలో అత్యధిక మాదిగలు 60 వేల వరకు ఉన్నారని, అటువంటి చోట కూడా మాదిగ గాని, కనీసం మాల గాని లేరని, ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. దీనిపై పార్టీ పెద్దలు రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవమని, ఈసారి కచ్చితంగా మధిరను సాధించి తీరుతామన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను మాదిగలకే సాధించి



తీరుతామన్నారు. జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్షానే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారని, అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడమనేది అత్యంత దురదృష్టకరమని అన్నారు. మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్న?మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రికి, టిపిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50% పైగా ఉన్నారని, వారికి కూడా ఎంతో అన్యాయం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు, ఖమ్మం లోక్‌సభ సీటును కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, కనకం మైసయ్య, కోటపుర్తి భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్, జిల్లా విజయకుమార్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా జమదగ్ని హిందూ మత ధర్మ సమ్మేళనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జమదగ్ని హిందూ ధర్మ హిందూ మత ధర్మ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం స్థానికంగా నిర్వహించిన హిందూ మత ధర్మ సమ్మేళనం కార్యక్రమం ఘన విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూ సమాజానికి చెందిన ప్రముఖులు, భక్తులు, యువత, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ మతం విశ్వంలోనే ప్రాచీనమైనది, శాంతి, సహనం, సనాతన విలువలకు ప్రతీక అని కొనియాడారు. హిందూ ధర్మం మనుషులకు నీతి, నిజాయితీ, సేవాభావం, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు.

అలాగే మన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టేవని, యువత హిందూ ధర్మంపై అవగాహన పెంచుకొని సంస్కృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భజనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నిర్వాహకులను హాజరైన వారు అభినందించారు. చివరగా దేశం, ధర్మం, సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షులు గందే గోవిందరాజులు అధ్యక్షత వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయవేదంత సముద్రాల శతోపచరులుగారు, విశిష్ట అతిథి గా గూడా నరసింహ మూర్తి ,





# ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు తొలగించాలి

### జెవివి విద్యా సదస్సులో వక్తల డిమాండ్

### కామన్ స్కూల్ విదానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదన

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 19:**

ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా తొలగించాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసదస్సు డిమాండ్ చేసింది. ఖమ్మంలోని డిపిఆర్‌సి భవన్‌లో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన విద్యాసదస్సులో ఎన్ఈపి-2020- ఉన్నత విద్య-తీరుతెన్నులు అంశంపై ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం, ఎన్‌సిఎఫ్ -2023-పాఠ్యాంశాల్లో మార్పులు అంశంపై విశ్రాంత ఆచార్యులు కోయ కోటేశ్వరరావు, తెలంగాణ పాఠశాల విద్య-సవాళ్లు అనే అంశంపై సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎడమ శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. విశ్వవిద్యాలయాలే స్వయంగా నిధులు సమకూర్చుకుని నడపడం వల్ల వాటిలో కేవలం ధనిక విద్యార్థులు మాత్రమే అభ్యసించగలుగుతారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. అలాగే గ్రేడింగ్ సిస్టం ద్వారా డిగ్రీని నాలుగేళ్లు చదువాల్సిన అవసరం ఉండడదని, దీని వల్ల డిగ్రీ చదివే వారి సంఖ్య తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఎన్‌సిఈఆర్‌టి పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతం, పిరియాడిక్ టేబుల్, జెనటిక్స్ వంటి బేసిక్ సైన్స్ పాఠాలు తీసివేయడం, చరిత్రలో మధ్య యుగాల నాటి ముస్లిం చరిత్రను పూర్తిగా తొలగించడం, అశాస్త్రీయమైన అంశాలను, రుజువు కాని అంశాలను చేర్చడం వంటి మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇప్పటికీ దేశంలో 34 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారని, వీరిని అక్షరాస్యులుగా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం లేదని అన్నారు. వాళ్లను అక్షరాస్యులుగా చేయాలంటే 1990లో ప్రజల భాగస్వామ్యంతో అక్షరాస్యతా ఉద్యమాన్ని నడిపినట్లుగా ఇప్పుడూ నిర్వహించాలన్నారు. ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ పిల్లల మనోవికాసాన్ని పెంచేలా ఉండాలే తప్ప చదువు అనే అంశాన్ని ఆ స్థాయిలో ఉంచవద్దని సూచించారు. ఇంటర్ స్థాయిలో పోటీ తత్వం వల్ల స్పర్ధలు పెరిగి ఒకరినొకరిపై ద్వేష భావం పెరిగే అవకాశాలుంటాయని, ప్రేమతత్వం లేకుండా పోతుందని



అన్నారు. విద్యాసదస్సు ప్రతిపాదనలు :విద్యాసదస్సులో ప్రతిపాదనలు చేశారు. బాల్య దశ నుండి ఉన్నత విద్య వరకు అందరికీ ఉచిత-నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలి. విద్యలో ప్రవేయివేటీకరణ-వ్యాపారీకరణ నిలిపివేయాలి. జిడిపిలో కనీసం 6 శాతం నిధులు కేటాయించాలి. కేంద్రీకరణను ప్రోత్సహించే ఎన్ఈపి-2020 రద్దు చేసి రాష్ట్రాల హక్కులను పరిరక్షించాలి. ఎన్‌సిఈఆర్‌టి పాఠ్య పుస్తకాలను స్వతంత్ర్యంగా ఉన్న విద్యావేత్తల ద్వారా తిరిగి రాయించాలి. ఉపాధ్యాయుల నియామకాలను పెంచడం, ఉపాధ్యాయులపై పడుతున్న అదనపు భారం తగ్గించాలి. సమాజ ఆధారిత అక్షరాస్యతా కార్యక్రమాలను చేపట్టాలి. ఉన్నత విద్య-పరిశోధనల నిధుల నియంత్రణ వ్యవస్థ మార్చి రాష్ట్రాలకు ఎక్కువ పాత్ర ఇవ్వడం, సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక సమాఖ్య సూత్రాలపై ఆధారపడిన ప్రజానుకూల విద్యావిధానం ప్రవేశపెట్టాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని సదస్సు ప్రతిపాదించింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా సమన్వయ కర్తగా వ్యవహించిన సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు శివన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎల్‌వి రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణశ్రీ, జెవివి గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా బిల్లుకు సానుకూలం.

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహిళా బిల్లుతో డిలిమినేషన్ బిల్లును పాస్ చేసుకోవాలని చూసిన కేంద్ర ప్రభుత్వ వ్యూహాలని తిప్పి కొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది. బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్యప్రచారాలకు తెరలేపుతున్నారు. మహిళా బిల్లును సప్రేట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాంతెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని అవమానిస్తూ పాకిస్తాన్ తో పోల్చి మాట్లాడటం బీజేపీ పార్టికి సరికాదు. గతంలో మహిళా బిల్లు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ప్రతి అశంలోను మహిళలకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ పార్టీనే గతంలో కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి ఇందిరాగాంధీని ప్రైమ్ మినిస్టర్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అదేవిధంగా భారత దేశ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నుంచి సోనియా గాంధీ చేసింది కాంగ్రెస్ పార్టీ ఈ దేశ రాష్ట్రపతి మీరా కుమారుని గాని చేసింది కాంగ్రెస్ పార్టీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఇంకెన్నెన్నో కానీ ఈ బీజేపీ పార్టీ మహిళా పక్షపాతి అని చెప్పుకుంటుంది కానీ ఆచరణలో మాత్రం శూన్యం దమ్ముంటే మోడీ గారు ప్రైమ్ మినిస్టర్ సీట్లు ఒక మహిళను కూర్చోబెట్టగలుగుతారా లేకపోతే బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఒక మహిళను నియమించే దమ్ముందా ఫస్ట్ వీటికి సమాధానం చెప్పలేని దద్దమ్మలు మహిళా బిల్లు పేరు మీద చీకటి బిల్లును పట్టుకొచ్చి దక్షిణాది రాష్ట్రాలను జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టి ప్రతిపక్షాలు అన్నిటిని ఏకదాటిపైకి తీసుకువచ్చి బిల్లును దిలిమినేషన్ బిల్లును వ్యతిరేకించి ఇయ్యాల విజయం సాధించింది కాంగ్రెస్ పార్టీ

బీజేపీ పార్టీ ఒక్క రోజైనా మహిళలకోసం ఆలోచించిందా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి మహిళా బిల్లుకు వ్యతిరేకం కాదు డిలిమినేషన్ తో కొన్ని రాష్ట్రాలకు అన్యాయం జరగనుంది కాబట్టే మా ముఖ్యమంత్రి రేవంత్ పార్లమెంట్‌లో ద్వజమెత్తారు. దమ్ముంటే సోమవారం రోజున మహిళ రిజర్వేషన్ బిల్లును కేంద్రం పార్లమెంట్లో పెట్టాలి అని సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట మండల అధ్యక్షుడు సత్యం, పోషణ వెంకన్న, సంగెశీ మండలం మాధవరెడ్డి, గీసుకొండ మండల అధ్యక్షుడు శ్రీను, మూడో డివిజన్ కార్పొరేటర్ శి బి అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్, కోదాటి అనిల్, గిన్నారం రాజు, తాజ్ముర్ ఖాన్ , కామాలుద్దీన్, దినేష్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్19:**

మండలంలోని దామెర గ్రామంలో ఈ నెల 22న బుదవారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ, పూర్ణాహుతి,అగ్ని ప్రతిష్ట నిర్వహించబడును. 23న గురువారం ఉదయం 6గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి రథోత్సవము, స్వామివారి ఊరేగింపు జరుగును. భక్తులంతా విచ్చేసి కార్యక్రమము విజయవంతం చేయాలని బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ జిల్లా శోభ సహదేవ్ తెలిపారు.



# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ వారి అగ్నిమాపక వార్షికోత్సవం

**నీలగిరి వార్త ఏప్రిల్19:**

అగ్నిమాపక కేంద్రం నుండి అగ్నిమాపక అధికారి, సిబ్బంది, వాహనం తో బయలుదేరి వెళ్ళి సాయి హాస్పిటల్ కమ్యూనిటీ హెల్త్ మరియు కార్తికేయ హాస్పిటల్ వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించి అగ్ని ప్రమాదాలు ఏర్పడినప్పుడు వాటిని ఎలా నివారించాలో డెమో చేసి చూపించడం జరిగినది. తదుపరి ఆయా ప్రాంతాలలో కరపత్రాలను పంచడమయినది . ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ ఆర్ చంద్ర శేఖర్ , పి శ్రీనివాస రావు , కె వి విశేఖర్ , డి .నానాజీ , ఎన్ వి వి ఎస్ నారాయణ , ఎం. సురేష్, డి. వెంకటేష్, పాల్గొన్నారు.....



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి

### ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 19:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి,కార్మికులపై పనిభారాలు పెంచి,ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్ల ను పరిష్కరించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఎస్ డబ్ల్యు ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం ఖమ్మం మంచికంటి భవనంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు,కేంద్ర,రాష్ట్ర కార్మిక,ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ప్రధాన వక్తగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని,2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ,2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు.సమ్మె డిమాండ్లను పరిష్కరించి,ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు.ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు, వ్యాపారులు ,విద్యార్థులు ,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు,వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా నే సమ్మె లోకి నెట్టి వేయబడ్డామన్నారు.వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్




సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడితూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని,సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని,విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు.ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య లు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావ సందేశం ప్రకటించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్,ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన లో గంగపుత్ర (బెస్త) కులాన్ని గుర్తించాలని ఎం ఎల్ ఏ కు వినతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ ఉమ్మడి జిల్లా "తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు పాక ఓం ప్రకాష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాక వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షులు తులసి కళ్యాణి,మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, కల్లూరి పవన్ , రఘు లు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని ఆదివారం కలిసి గంగపుత్రులకు జరుగుతున్న అన్యాయం పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం వివిధ వార్త పత్రికలలో కులగణనకు సంబంధించిన, కులాల వారీగా జనాభా వివరాలను ప్రచురించడం జరిగిందని ఇందులో తెలంగాణలో సంప్రదాయ చేపల వృత్తిదారులైన గంగపుత్ర, బెస్త, గూండ్ల కులాలను విస్మరించడం ఆంధ్రప్రదేశ్ కు చెందిన అగ్నికులక్షత్రియులను పేర్కొనడంపై తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేయడం జరిగింది.ఇందులో ప్రధాన కులాలను విస్మరించడమేనని తెలియజేస్తూ వెంటనే ప్రభుత్వ కులగణన నివేదిక ప్రకారము గంగపుత్ర, బెస్త, గూండ్ల వాస్తవ జనాభా సమాచారాన్ని విడుదల చేయాలని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించాలని, వెంటనే సవరణలు చేపట్టి తమకులానికి సరైన సంఖ్యను ప్రకటించాలని డిమాండ్ చేశారు.
లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం
పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తగిన చర్యలు చేపడుతామని సి ఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో సార్గు శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు.


### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నారాయణరెడ్డి దంపతుల జ్యోతి ప్రజ్వలన.

### బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ,గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య సేవ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయం వ్యక్తమై దర్శింపవచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దివి: 19-04-202 ఆదివారం నుండి 30-04-2026 గురువారం వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఈ రోజు (19-04-2026 ఆదివారం) అంకురార్పణ జరిగినది. ఉదయం గం|| 4-00లకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట ఆలయ అర్చకులు అమ్మవారికి ఉత్సవాంగీకార ప్రార్థన జరిపారు. అనుజ్ఞ లభించిన వెంటనే అమ్మవారికి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ రోజు కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యహవాచనం, నాంది, ఇడాహవాచనం, బ్రహ్మకూర్చహటరీమం, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణవతి సేవను, సాయంకాలం సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. ఈ బ్రహ్మోత్సవాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎండపొడ లేకుండా నీడనిచ్చే విధంగా శాశ్వత ప్రాతిపదికపై భక్తుల సౌకర్యార్థం తెలంగాణా శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి 10 లక్షల రూపాయల విరాళంతో నిర్మాణం జరిపిన జర్మన్ పెండాల్స్ రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. అటు పిమ్మట దేవాలయ ధర్మకర్తల మండలి కార్యాలయమును కూడా ఎం.ఎల్.ఏ ప్రారంభించారు. తదుపరి ప్రతిసరబంధం, ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హటరీమం అనంతరం బ్రహ్మోత్సవ అంకురార్పణ జరిపి సాయంతన పూజ నిర్వహించడంతో ఈ రోజు కార్యక్రమం పూర్తయింది. ఈ రోజు అంకురార్పణ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. తెలంగాణా తొలి సభాపతి శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదన నాచారి, తెలుగు విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్ డా|| త్రిమూర్తుల గౌరిశంకర్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డా|| వేములవాడ మదన్మోహన్ ఈ రోజు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు వందలాదిగా చొల్లేది కృష్ణమాచారి నేతృత్వంలో మేళతాళాలతో పట్టుచీరలు, పూజాద్రవ్యాలు అమ్మవారికి విశ్వబ్రాహ్మణ మహిళా సమాజం పెద్ద ఎత్తున తరలివచ్చి సమర్పించి పూజాదికములు నిర్వహింపజేశారు. గణపతి సేవను వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణసంఘం వారు నిర్వహించారు.ఆదివారం కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రముఖులలో శ్రీయుతులు పెండోట సురేష్కుమార్, డా|| పొడిశెట్టి విష్ణువర్ధన్, బండ్లోజు నర్సింహాచారి, శ్రీరామోజు నాగసోమేశ్వర్, మండలోజు జగన్, బొజ్జా



రవీందర్ రావు, కొక్కొండ రాజేంద్రప్రసాద్, సిద్దోజు వీరన్న, గజ్జెల వీరన్న, వీణవంక సదానందం, ఆరోజు సురేందర్, రాంబాబు, గుగ్గిళ్ళ శశిరేఖ, చెంగెల్లి హేమలత, భారతి, బెజ్జంకి పూర్ణాచారి, రాధాకృష్ణ, శ్రీనివాసచారి, సదాశివుడు, అద్దంకి నాగేశ్వర్రావు, హైకోర్టు న్యాయవాదులు పెండోట శ్రీనివాస చారి, మదుపు సత్యనారాయణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చిలుకూరి లక్ష్మిరామాచారి, రాష్ట్ర నాయకులు యశోద, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.సాయంకాలం సుబ్రహ్మణ్య సేవ ప్రముఖ న్యాయవాది శ్రీ మాతంగి రమేష్- డా|| కృష్ణవేణి దంపతులు శ్రీ గోవిందు నాగరాజు--శ్యామల దంపతులు సౌజన్యంతో మాదిగ కులస్తులు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, పెండాల్స్, చల్లటి త్రాగునీరు, మజ్జిగ, ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు చేయబడ్డాయి. ఏర్పాట్ల ప్రగతిని ఆలయ కార్యనిర్వహణాధికారి అసిస్టెంట్ కమీషనర్ రామల సునీత పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వేలాదిగా అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులకు ధర్మకర్తలు తగు ఏర్పాట్లు చేశారు. రేపు ఉదయం గం|| 11-00లకు ధ్వజారోహణ కార్యక్రమంతో 10 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ ప్రధానార్చకులు
శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాలలో క్రికెట్ క్రీడా పోటీలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఒకరోజు క్రికెట్ క్రీడా పోటీలను ఆదివారం నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక చురుకుదనం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.
ఈ పోటీలలో ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, క్రీడా విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఏ.టి.బి.టి. ప్రసాద్, అధ్యాపకులు జితేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోమాజీ సింగిల్ విండో డైరెక్టర్ వంకాయల రాజశేఖర్ తల్లి నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిశరణ్ రావు మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి సర్పంచ్ సునీత రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బెజగం మహేష్, మూడో వార్డు సభ్యులు ఎరుకల రజిత కిషన్ కట్ట తిరుపతి గౌడ్ పచ్చిమట్ల శ్రీనివాస్ ఎల్లా రాంరెడ్డి ఎరుగోక్కుల దేవయ్య కూతురు బక్కయ్య వంకాయల గట్టయ్య బండారి శ్రీనివాస్ మూడుగురి రాజు ములుకుట్ల సునీల్ తునికి నరేష్ తదితరులు ఉన్నారు.





# రాంపూర్ గ్రామంలో చలివేంద్రం ప్రారంభోత్సవం.

**కోటగిరి, ఏప్రిల్ 19, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంలో వేసవి ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో సీనియర్ సిటిజన్ ఉపాధ్యాయుడు రంగారావు ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందర ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శాంతిని భాయి మాట్లాడుతూ గ్రామస్తులు అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే వారు కూడా ఈ కేంద్రం ద్వారా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, తాటికొండ సురేష్ గౌడ్, దుబాస్ కృష్ణ, నేరడి భూములు, దుబాసు భూమయ్య, అనిల్, చిన్నోళ్ల సాయిలు, రాజేంద్రప్రసాద్, రజిని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆకునూరు జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

సైదాపూర్ మండల్ ఆకునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1996-97 లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జరిగింది. ఈ ఆత్మీయ పలకరింపులతో మధుర జ్ఞాపకాలు, పరిచయ కార్యక్రమాలతో ఆత్మీయ సమ్మేళనం ఉత్సావంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి అధ్యాపకులను సన్మానించారు.



# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం





## హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంపర్క్ ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. మరొక మహిళా వక్త నీలిమా మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు గూడ అశోక్ రెడ్డి, మేకల ఓంప్రకాశ్, డిప్యూటి మేయర్ సునీల్ రావు, కార్పోరేటర్ లు నాంపల్లి రేణుక శ్రీనివాస్, సాగాని కొమురయ్య మరియు దక్షిణామూర్తి, నాగరాజు, గజేందర్, రవీందర్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, మామిడి రమేశ్, ఆదిరెడ్డి, భగత్ నగర్ బస్తీ లోని వివిధ కాలనీల నుండి తరలివచ్చిన హిందూ బంధువులు పాల్గొన్నారు.

# బాలనగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## రైతు సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి పాలన

## మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

తెలంగాణ రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలని రైతే రారాజుగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని బాలనగర్‌లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఊరూరా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి తక్కువ ధరకే విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. రేపటి నుండే రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని కొనియాడారు. ఇప్పటికే అర్హులైన రైతులకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని ఆయన సహకారంతో రైతులు మరింత అభివృద్ధి చెందుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధులు స్థానిక కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



### బావనా ఋషి సమాజ సేవా సంఘం మార్కండేయనగర్

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మార్కండేయనగర్ నూతన అధ్యక్షులు దూస రఘు పాలకవర్గం ప్రమాణ స్వీకారం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బావనా ఋషి సమాజ సేవా సంఘం మార్కండేయనగర్ వేములవాడ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మార్కండేయ నగర్ లో అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులు25 వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ(రాజు)మరియు ఐదో వార్డు కౌన్సిలర్ వాసాల శ్రీనివాస్ లావణ్య మరియు పట్టణ పద్మశాలి అధ్యక్షులు రాంపల్లి వెంకటరమణ. ఉపాధ్యక్షులు కొక్కుల శ్రీనివాస్ మరియు వారి పాలకవర్గం. మరియు బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్. హాజరై నూతనంగా ఎన్నికైన మార్కండేయనగర్ అధ్యక్షులు దూస రఘు మరియు వారి కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం జరిపించి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసం రమేష్ ఉపాధ్యక్షులు అడ్డగట్ల అశోక్ మరియు రాజ్ గంగారాం కోశాధికారి గూడూరి నరేష్ కుమార్ మరియు పాలక వర్గం సభ్యులు వేములవాడ పట్టణ పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమానికి సభ నిర్వాహకులు చిప్ప యాదగిరి వ్యవహరించారు అధ్యక్షులు మాట్లాడుతూ నూతన సభ్యత్వం ప్రారంభించామని కుల బాంధవులకు తెలిపారు ఈరోజు నూతన సభ్యత్వం తీసుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎనగల్ గ్రామంలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు


**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## వాహనదారులు నిబంధనలు పాటించాలి: చందుర్తి ఎస్సై రమేష్

చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని మరియు నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాల నివారణకు మరియు ప్రజల రక్షణ కోసమే ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించిన ఆయన, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామరక్ష: శ్రీ శ్రీ శ్రీ శంకర స్వామీజీ








**శివ మారుతి బస్తీ 'హిందూ సమ్మేళనం' విజయవంతం**

**తరలివచ్చిన భక్తులు, ప్రముఖులు**

**ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లిన ఏబీ కన్వెన్షన్ హాల్**

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైక్యతను చాటడం ద్వారానే భారతదేశం తిరిగి విశ్వగురువుగా నిలబడగలదని శ్రీ శ్రీ శ్రీ శంకర స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఏబీ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ , విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శివ మారుతి బస్తీ 'హిందూ సమ్మేళనం' అత్యంత వైభవంగా నిర్వహించబడింది. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం? కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, బిజెపి నేతలు అందె బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు మరియు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. తొలుత భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు బెజగం రమేష్, కార్యదర్శి అయ్యబాయి ఆంజనేయులు, కోశాధికారి సోమ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగింది.?సనాతన ధర్మం ఒక జీవన విధానం?ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ శంకర స్వామీజీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు:?"మన ఐక్యతే మన బలం. కుల, ప్రాంత, భాషా విభేదాలను పక్కన పెట్టి హిందువులందరూ ఒకటిగా నిలవాలి. సనాతన ధర్మం కేవలం మతం కాదు, అది ప్రపంచానికి శాంతిని నేర్పిన ఒక గొప్ప జీవన విధానం. నేటి యువత పాశ్చాత్య సంస్కృతిలో పడి మన మూలాలను మర్చిపోవడం విచారకరం. ప్రతి ఇంట్లో పిల్లలకు రామాయణ, భారత గాథలను నేర్పించాలి. ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుంది."?వక్తల ఉద్బోధ?ముఖ్య వక్తగా హాజరైన సహప్రాంత ప్రచారక్ ప్రభు కుమార్ మాట్లాడుతూ హిందూ శక్తిని సంఘటితం చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. విశ్వహిందూ పరిషత్ మహిళా వక్త సాధ్వి శ్రీవాణి గారు మాట్లాడుతూ.. ధర్మ పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బస్తీలోనూ ధర్మ చైతన్యం రావాలని ఉద్ఘాటించారు. సాంస్కృతిక ప్రదర్శనలు?కార్యక్రమంలో భాగంగా రమేష్ చారి ప్రదర్శించిన 'బస్మాసుర' ఏకపాత్రాభినయం ఆహూతులను మంత్రముగ్ధులను చేసింది. కళజ్యోతి సాంస్కృతిక సంస్థ చిన్నారులు చేసిన కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.?పాల్గొన్న ప్రముఖులు?ఈ సమ్మేళనంలో విశ్వహిందూ వాహిని సభ్యులు బండారి రమేష్, నాగిళ్ల ప్రభాకర్, కౌన్సిలర్లు పెంటయ్య, రాజు నాయక్, అనిత రఘునాథ్ యాదవ్, పేట అశోక్, న్యాయవాది కల్వ యాదగిరి, రామ్మోహన్, వక్త హరీష్ కుమార్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పగతి ఎన్‌క్లేవ్‌లో ఘనంగా నిర్వహించిన హిందూ సమ్మేళన ఉత్సవం.

మియాపూర్ నీలగిరి వార్త .

అదివారము రోజు మియాపూర్‌లోని ప్రగతి ఎన్క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువత, మహిళలు మరియు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని సామాజిక ఐక్యతను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా నిలిచినవి చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు. ముఖ్యంగా మహిషాసుర మర్దిని నృత్యం, వందేమాతరం నృత్యం, ఓంకారరూపిణి, శ్రీరామ పట్టాభిషేకం,ఆనంద తాండవం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామిజీ , హిందూ ధర్మ మహత్యాన్ని వివరించి, శాంతి మరియు ఆరోగ్యానికి యోగ ముద్రల ఆచరణతో పాటు పౌర బాధ్యతలను పాటించాలని సందేశమిచ్చారు. ఆయన సందేశం సభికులను ఆలోచింపజేసింది. విశిష్ట అతిథి రాజేశ్వరి బుద్ధిరాజు , పంచ పరివర్తన అంశాన్ని వివరిస్తూ కుటుంబ విలువలు, పౌర బాధ్యత, సామాజిక చైతన్యంపై అవగాహన కల్పించారు. అలాగే శ్రీరాముని ధర్మబోధను ప్రస్తావిస్తూ, ధర్మం కోసం యుద్ధం కొన్ని సందర్భాల్లో తప్పనిసరి అయినప్పటికీ, ప్రాణ నష్టం తగ్గించే విధంగా ఆచరణలో ఉండాలని సూచించారు. మరో విశిష్ట అతిథి రాంపల్లి మల్లికార్జున్ , హిందూ ధర్మ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. స్వామి వివేకానంద ఆలోచనలు మరియు కార్యాచరణను గుర్తుచేస్తూ, యువత మంచి మార్గంలో నడవాలని ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సాంస్కృతిక చైతన్యం, హిందూ ఐక్యత, ధర్మ మార్గం పట్ల ప్రజల్లో మంచి స్పందన ఏర్పడింది. ఆకర్షణీయంగా అలంకరించిన వేదిక మరియు సమగ్ర ఏర్పాట్లు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. హిందూ సమ్మేళన ఉత్సవ సమితి, బాలాజీ బస్తీ, మియాపూర్ సభ్యులు వాలంటీర్లు ఎంతో కృషితో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించి సేవా భావాన్ని చాటిచెప్పారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రేక్షకులు నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కోనరావుపేట మండలం నిమ్మపల్లి, గొల్లపల్లి, మరిమడ్ల గ్రామ సర్పంచ్లు, వార్డు సభ్యులు**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ సర్పంచ్ కమ్మరి స్వప్న నాగరాజు, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ మాడుగుల ఆమని శ్రీకాంత్,మరిమడ్ల గ్రామ సర్పంచ్ కోల స్వాతి శ్రీనివాస్ లు నిమ్మపల్లి గ్రామ వార్డు సభ్యులు మ్యాదరి రాఘవేందర్, దేవయ్య, పూజారి లావణ్య లింబయ్య లు కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు,వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు... ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యం అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నం బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా వంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు... గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్క పథకాన్ని రద్దు చేయకుండా వాటిని అమలు చేస్తున్నే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా విజయం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ దంక మోగిస్తున్నారని అన్నారు..నేడు పార్టీలో చేరిన వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుందని అన్నారు.. వారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని అన్నారు.. పేద ప్రజలకు ఇల్లు లేని నిరుపేదలకు, రేకుల షెడ్ లో ఉన్నవారికి రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు..
కాంగ్రెస్ పార్టీ సర్పంచులు లేని గ్రామాల్లో కూడా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేస్తామని ఎన్నికల అయ్యాక రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తూ ముందుకు పోతామని



# వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా రాంపెల్లి వెంకటరమణ వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా రాంపెల్లి వెంకటరమణ ఉపాధ్యక్షులు గా కొక్కుల శ్రీనివాస్, వాసం భూమేశ్వర్, నడిగట్ల బిక్షపతి, నాగుల విష్ణు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా తాటికొండ రాజు క్యాషియర్ గా రాపెల్లి శ్రీధర్. సహాయ కార్యదర్శి గా అంబటి గంటాద్రి, వాసం వెంకటస్వామి నీ ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి బూర సదానందం తెలిపారు. అలాగే సంఘం గౌరవ అధ్యక్షులుగా తాటికొండ రాజయ్య, తాటికొండ శంకరయ్య అవధూత రజినీకాంత్ ప్రచార కార్యదర్శిగా కోనమ్మ గారి రాము,కార్యవర్గ సభ్యులుగా కొండబత్తినీ రాజేందర్,వేముల గంగాధర్,కోడం గణేష్ ,గుజ్జె మనోహర్,మంత్రి రమేష్,అంబటి బాలాద్రి,వేముల భాస్కర్,చిందం లక్ష్మణ్, కొండబత్తిని సత్యం దోర్నాల రాము,అల్లాడి శ్రీనివాస్,వేముల రమేష్. మీడియా కన్వీనర్ గా కట్టెకోల రాంప్రసాద్ కోఆప్షన్ సభ్యులుగా దాసరి దేవేందర్, సిరిమల్లె శ్రీనివాస్, వేముల రమేష్, వాసాల నరేందర్, భోగ మధు, బండారి రమేష్ ,కొక్కుల వేణుగోపాల్, బిల్లా కృష్ణ హరి, తడిగొప్పుల బాలరాజు,పెండెం కిష్టయ్య, గౌరవ సలహాదారులుగా నాగుల సత్యనారాయణ, కొక్కుల బాలకృష్ణ, వాసాల శ్రీనివాస్, గూడూరి మధు, యేల్ల పోశెట్టి, తాటికొండ రామస్వామి, రాపల్లి శ్రీధర్ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఆదివారం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.







# పిరమిడ్ స్పిచ్యువల్ సొసైటీస్ మెగా శాఖహర కార్యక్రమంలో టీపీపీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ కేంద్ర టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి పిరమిడ్ స్పిచ్యువల్ వారు మెహర్ బాబా ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన,మందితో సామూహిక మెడిటేషన్ (ధ్యానం) 12:00 గంటల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,ధ్యానమంటే శ్వాస మీద ధ్యాస ధ్యానం సర్వరోగ నివారిణి ధ్యానం సకల భోగ కారిని ధ్యానం సత్య జ్ఞాన ప్రసాదినికార్యక్రమం మొత్తం కూడా మెడిటేషన్ అండ్ భగవద్గీత గురించి మాత్రమే ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలోౣూావీ అధ్యక్షులు కామిని జ్ఞానేశ్వర్, నిమ్మ భూమిరెడ్డి, బొల్లు చంద్రశేఖర్, సుదర్శన్, రామకృష్ణ, ప్రేమ్ సాగర్, మరియు భక్త బృందం ఉన్నారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్, గడ్డమీది మహేష్, భూపతి, కాంగ్రెస్ యూత్ నాయకులు, రాజశేఖర్, నిరంజన్, కోటేశ్వర్, పండు శ్రీకాంత్, శశి. రాహుల్ ఉన్నారు.




# దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**సమాజ సేవలో ముందున్న వారిని ప్రోత్సహించడం అందరి బాధ్యత -- చక్క బ్రదర్స్**

నీలగిరి వార్త

చక్క బ్రదర్స్,చక్క పకీరప్ప, చక్క శ్రీను,నాగప్ప,ఎడెల్లీ సన్నీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీతలు బి. ఆదినారాయణ,ఎస్.శేఖర్,టి. సాలప్పలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిం శ్రమిస్తున్న ఈ అవార్డు గ్రహీతలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం స్థాపనకు ఇలాంటి వ్యక్తుల సేవలు మరింత అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేట్ మండల్ పెద్దాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాముఖ్యతపై అంబేద్కర్ గారు చూపిన దారిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. యువత చదువు ద్వారా ఎదిగి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్,నరేష్,ఉప సర్పంచ్,సౌందర్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, మైలారం లింగం, మల్లయ్య, ఆకుల బాబు,గంగారాం,నరేందర్, సిద్ది రాములు,సాంబశివరాం, సాయిలు గడ, పెద్దపల్లి పాలకవర్గం సభ్యులు వార్డు పాల్గొన్నారు.







# పార్టీ నియమాలకు విరుద్ధంగా జరిగిన చేరికలు చెల్లవు

## కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు ఈరోజు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, జనసేన జిల్లా నాయకుడు నర్సా గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక పార్టీ నియమాలకు విరుద్ధమని, అందువల్ల ఆ చేరిక చెల్లదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన నియమావళి, వ్యవస్థ ఉన్నదని ఆయన తెలిపారు. పార్టీ లోకి కొత్తగా సభ్యులను చేర్చే అధికారము కేవలం సంబంధిత పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, పిసిసి అధ్యక్షులు మరియు ఏఐసీసీ ప్రతినిధులకు మాత్రమే ఉందని పేర్కొన్నారు.ఈ అధికార పరిధిని అతిక్రమిస్తూ ఎవరైనా వ్యక్తులు స్వేచ్ఛగా చేరికలు నిర్వహించడం పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకమని, అలాంటి చర్యలు పార్టీ క్రమశిక్షణను దెబ్బతీస్తాయని ఆయన హెచ్చరించారు. ఇటువంటి చట్ట విరుద్ధమైన చేరికలను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు.అలాగే, పార్టీ నియమాలను ఉల్లంఘిస్తూ ఎవరు అయినా అనధికారికంగా చేరికలు నిర్వహించిన పక్షంలో, వారిపై పార్టీ అధిష్టానం కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని, అలాంటి చేరికలు చట్టపరంగా మరియు సంస్థాగతంగా చెల్లవని పండ్ల రాజు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నియమావళిని కచ్చితంగా పాటిస్తూ పార్టీని బలోపేతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన సూచించారు.



# దాతల సహకారంతో గత 5సంవత్సరాలుగా పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరోనా కష్టకాలం నుండి గత 5 సంవత్సరాలుగా అన్నదాన సేవా కార్య క్రమాలలో విశిష్టసేవలు అందిస్తున్న ట్రస్టు సభ్యులను సన్మానించిన ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్
అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న1825 రోజులుగా అన్నార్తులకు పేదలకు అన్నదానంట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో గత 5 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే గత 5 సంవత్సరాలుగా అన్నదాన సేవాకార్య క్రమాలకు విరాళాలు అందిస్తూ ట్రస్టు ద్వారా చేసే కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు శ్రేయోభిలాషు లకు మరియు ప్రతీరోజు క్రమం తప్పక పత్రికల్లో ప్రచురిస్తున్న పాత్రికేయ మిత్రులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే ట్రస్టు ద్వారా చేసే కార్య క్రమాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ట్రస్టు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని లినేటి అన్న దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివ దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గ



సంప్రదించలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ మధు కవిత తోట రాజు (కౌన్సిలర్) డాక్టర్ బెజ్జంకి రవీందర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ వొడ్యాల వేణు పొలాస రాజేందర్ నక్క వేణు గజ్జెల శ్రీనివాస్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ ఏలేశ్వరపు సాయినాథ్ మఠం శివకుమార్ సిన్నన్ ముబారిక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యుడు మహమ్మద్ ఘాజీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియమితులైన మొహమ్మద్ ఘాజీ, తెలంగాణ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన షబ్బీర్ అలీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం తనకు గొప్ప బాధ్యతగా భావిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ఘాజీని అభినందిస్తూ, ఆయనకు ఆశీస్సులు అందించారు. తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు మరియు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేణి సందీప్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణంలో ఆగిపోయిన మార్కెట్ భవనంలో తాత్కాలిక 'మినీ రైతు బజార్' ఏర్పాటు

## ప్రజలు, రైతుల ఇబ్బందులను తొలగించిన మున్సిపల్ చైర్మన్ అగ్గునూరి బస్వం చొరవ

## ఒకే చోట అందుబాటులోకి వచ్చిన కూరగాయలు, పండ్లు

**నీలగిరి వార్త ప్రతినిధి**

షాద్‌నగర్,షాద్ నగర్ పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన సమీకృత మార్కెట్ నిర్మాణంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు మరియు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణంలోని పటేల్ రోడ్డులో నిర్మాణంలో ఉండి ఆగిపోయిన మార్కెట్ భవనంలోనే తాత్కాలికంగా లి'మినీ రైతు బజార్'లిను ఏర్పాటు చేశారు.నేపథ్యం: గతంలో పటేల్ రోడ్డులోని పాత మార్కెట్ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉండేది. వినియోగదారుల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసం ఉత్పత్తులు అన్నీ ఒకే చోట లభించేలా మున్సిపల్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే, అనివార్య కారణాల వల్ల ఈ భవన నిర్మాణం సగంలోనే నిలిచిపోయింది. దీంతో వ్యాపారులు, రైతులు రామాలయం ముందు రోడ్డు పైన, గంజి ప్రాంతంలోనూ తాత్కాలికంగా వ్యాపారాలు చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.చైర్మన్ చొరవ – తాత్కాలిక పరిష్కారం:?ఈ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అగ్గునూరి బస్వం, నిరుపయోగంగా ఉన్న సగం పూర్తయిన భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. కౌన్సిలర్ల సహకారంతో సత్వరమే చర్యలు చేపట్టి, ఆ భవనంలోనే మినీ రైతు బజార్‌ను సిద్ధం చేయించారు.ఈ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు:?రైతులకు: ఎండ, వానల నుండి రక్షణ లభించడంతో పాటు తమ



ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఒక స్థిరమైన వేదిక దొరికింది.ప్రజలకు: రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, ఒకే చోట తాజా కూరగాయలు, పండ్లు కొనుగోలు చేసే వెసులుబాటు కలిగింది.పట్టణ సుందరీకరణ: రోడ్లపై క్రమపద్ధతి లేకుండా జరిగే విక్రయాలు తగ్గి, పట్టణంలో ట్రాఫిక్ సమస్య [illegible] పరిష్కారమైంది.కృతజ్ఞతలు:?నిర్మాణంలో ఉన్న భవనాన్ని సమర్థవంతంగా వినియోగంలోకి తెచ్చి తమ సమస్యను తీర్చినందుకు గాను స్థానిక రైతులు, వ్యాపారులు మరియు పట్టణ ప్రజలు మున్సిపల్ చైర్మన్ అగ్గునూరి బస్వం గారికి, కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ భవన నిర్మాణాన్ని పూర్తిగా పూర్తి చేసి శాశ్వత ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలని వారు కోరుతున్నారు.

# కాపు వాడ బస్తీ హబస్తీసమ్మేళన ఆహ్వాన పోస్టర్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 27న కరీంనగర్ పట్టణం కాపు వాడ, మారుతి నగర్ బస్తీలో జరిగే హిందూ సమ్మేళన ఆహ్వాన పోస్టర్ ను ఆదివారం రోజున ఆవిష్కరించారు. హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని శ్రీ మాత అమ్మ భవాని హిందూ సమితి అధ్యక్షులు ధనపురి సాగర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు యంసని అశోక్ కార్యదర్శి మ్యాడశీ కిరణ్ కోశాధికారి రావికంటి సత్యనారాయణ బస్తీకి చెందిన వివిధ కుల సంఘుల పెద్దలు,35 36 డివిజన్ కార్పొరేటర్ లు సాధవేణి సుజాత శ్రీనివాస్, తోట అనిల్,వివిధ క్షేత్రాల నాయకులు ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

